చేర్యాలలో పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి

సిద్దిపేట: పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజులారాజనర్సు

తొగుట: చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఏఎన్ఎం కృష్ణవేణి

రాయపోల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ అనిత, వైద్యసిబ్బంది

మద్దూరులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీడీవో రామ్మోహన్

కొమురవెల్లి: మల్లిముచ్చాలలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కీర్తన

మిరుదొడ్డిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఉత్సాహంగా పల్స్‌పోలియో

నిండు జీవితానికి రెండు చుక్కలు

జిల్లాలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

పల్స్‌పోలియో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. నేషనల్ ఇమ్యూనైజేషన్ డేను పురస్కరించుకుని ఆదివారం జిల్లాలో ఐదేండ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ పంచాయతీలు, పీహెచ్‌సీలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వందశాతం పల్స్‌పోలియో సక్సెస్ అయ్యేలా వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.

– సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, మార్చి 3

మర్కూక్: పాములపర్తిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ పాండుగౌడ్

గజ్వేల్: అహ్మదీపూర్‌లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్

హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ మానస

కుకునూర్‌పల్లి: లకుడారంలో పోలియో చుక్కలు వేస్తున్న దేవీరవీందర్

గజ్వేల్ అర్బన్: బీడీకాలనీలోని కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్టేట్ అబ్జర్వర్ ప్రమీలారాణి

హుస్నాబాద్‌టౌన్: పోలియో చుక్కలు వేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజిత


అక్కన్నపేటలో జడ్పీటీసీ భూక్యామంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాంబరాజు

వర్గల్ మండలం నెంటూర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ బాలలేశంగౌడ్

దుబ్బాక టౌన్: రేపల్లెవాడలో పోలియో చుక్కలు వేస్తున్న చైర్‌పర్సన్ వనిత

దుబ్బాక టౌన్: దుంపలపల్లిలో వైస్ చైర్‌పర్సన్ సుగుణాబాలకిషన్‌గౌడ్

బెజ్జంకిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ నిర్మల, జడ్పీటీసీ కవిత

పోలియో చుక్కలు వేయించాలి

గజ్వేల్ దవాఖానలో పల్స్‌పోలియోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్‌అర్బన్, మార్చి 3: చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ఆదివారం చిన్నారులకు వారు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, జడ్పీటీసీ పంగ మల్లేశం, గజ్వేల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్, శ్రీగిరిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాహుల్, బల్బీర్ సింగ్, అహ్మదీపూర్ వైద్యాధికారి బల్బీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్టేట్ అబ్జర్వర్ ప్రమీలారాణి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల్లోని పల్స్‌పోలియో కేంద్రాల్లో సిబ్బంది పనితీరును పల్స్‌పోలియో స్టేట్ అబ్జర్వర్ ప్రమీలారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, డీపీహెచ్ఎన్‌వో ఏసుమేరి ఉన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో పల్స్‌పోలియో కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్టేట్ అబ్జర్వర్ ప్రమీలారాణి

నిండు జీవితానికి రెండు చుక్కలు

సిద్దిపేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ

సిద్దిపేట, మార్చి 3: చిన్నారుల చక్కటి జీవితానికి రెండు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పుర అర్బన్ హెల్త్‌కేర్ సెంటర్‌లో డీఎంహెచ్‌వో కాశీనాథ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణితో కలిసి ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేండ్లలోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మూడు రోజులు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు పూర్ణిమాఎల్లం, బందారం లతారాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు పీహెచ్‌సీలో...

చిన్నకోడూరు, మార్చి 3: చిన్నారుల జీవితానికి రెండు చుక్కలు వేయిస్తే భవిష్యత్‌లో అంగవైకల్యం రాకుండా ఆరోగ్యంగా ఉంటారని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఎంపీపీ కూర మాణిక్యరెడ్డితో కలిసి ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్యురాలు సరిత, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేశ్‌చంద్ర, సీహెచ్‌వో సూర్యప్రకాశ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఏసీపీగా పురుషోత్తంరెడ్డి

గజ్వేల్, మార్చి 3: గజ్వేల్ ఏసీపీగా కె.పురుషోత్తంరెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన బాలాజీని బదిలీ చేస్తూ ఆయన స్థానంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మల్కాజిగిరి ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తంరెడ్డిని గజ్వేల్‌కు బదిలీ చేశారు. గజ్వేల్ ఏసీపీగా బాలాజీ గత నెలలోనే ఇక్కడికి వచ్చారు. నెల రోజులు కాకముందే బాలాజీని బదిలీ చేయడంపై రాజకీయ నాయకుల ప్రమేయంతోనే జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు.

హక్కుల సాధనకు కలిసి పోరాడుదాం

మాట్లాడుతున్న సంఘం గౌరవ అధ్యక్షుడు ఇదారి మల్లేశం

సిద్దిపేట టౌన్, మార్చి 3: బీడీ కమీషన్‌దారుల హక్కుల సాధనకు కలిసి పోరాడుదామని బీడీ కమిషన్ దారుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఇదారి మల్లేశం పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఆదివారం హిందూ మజ్దూర్ సభ కార్యాలయంలో తెలంగాణ ఆల్ బీడీ కమిషన్ దారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీడీ కార్మికులకు ఇస్తున్న 25 శాతం కూలీ రేట్లనే కమీషన్ దారులకు ఇవ్వాలన్నారు. కార్మికులకు ఇస్తున్న తునికాకు నాసిరకంగా ఉంటుందని, నాణ్యమైన ఆకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 31తో బీడీ కమీషన్‌దారుల ఒప్పదం ముగుస్తున్నందన నూతనంగా అగ్రిమెంట్ విషయమై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇదారి లక్ష్మణ్, బీడీ కమిషన్ దారులు తిరుపతిగౌడ్, మాధవ రెడ్డి,సత్యనారాయణ, మధవరావు, జ్ఞానేశ్వర్, సత్యం, నర్సింహులు, ఆంజనేయులు, భూమేశ్, నారాగౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్లకు రూ. 50వేల నగదు

విన్నర్ జట్టుకు నగదు, బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

అక్కన్నపేట, మార్చి 3: మండలంలోని జనగామలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. గ్రామానికి చెందిన కొండం సంపత్‌రెడ్డి సొంతఖర్చులతో తన తండ్రి కొండం భూంరెడ్డి జాపకార్థ మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 45 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్‌లో మల్లంపల్లి గ్రామ టీం విన్నర్‌గా, పెద్దతండా టీం రన్నర్‌గా నిలిచాయి. మల్లంపల్లి విజేత జట్టుకు రూ. 30 వేల నగదు, పెద్దతండా టీంకు రూ. 20 వేల చొప్పున నగదు ప్రైజ్ మనీ, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, గాదె రాజిరెడ్డి, కంకణాల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సమత్వ సాధనలో సౌజన్య మూర్తులు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అప్పాల ప్రసాద్,కవులు

త్యాగాల ఫలితమే సమరసత భారతం

సిద్దిపేట టౌన్, మార్చి 3: మహనీయుల త్యాగల ఫలితమే నేటి సమరసత భారతం అని ప్రముఖ కవి,రచయిత డాక్టర్ భాస్కర్ యోగి అన్నారు. సిద్దిపేట అంబిటాస్ పాఠశాలలో భాస్కర్ యోగి రచించిన 'సమత్వ సాధనలో సౌజన్యమూర్తులు' అనే పుస్తకాన్ని సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రత్నం, డాక్టర్ నరేశ్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రుక్మిణి, డాక్టర్ అరవింద్, రమేశ్, రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసశర్మకు అవార్డు ప్రదానం చేస్తున్న సర్ సీవీ రామన్ అకాడమీ నిర్వాహకులు

శ్రీనివాసశర్మకు శిరోమణి అవార్డు

కొండపాక, మార్చి 3: మీడియా, ధార్మిక రంగాలకు చేసిన సేవలను గుర్తించి మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యూస్ రీడర్, ధార్మిక ఉపన్యాసకుడు కోట శ్రీనివాసశర్మకు హైదరాబాద్‌కు చెందిన సర్ సీవీ రామన్ అకాడమీ నిర్వాహకులు శిరోమణి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసశర్మకు అవార్డు రావడంపై స్వయంభూ శంభులింగేశ్వర సేవా సమితి ట్రస్ట్ సభ్యులు మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సంకేత్‌శర్మకు పురస్కారం ప్రదానం చేస్తున్న సర్ సీవీ రామన్ అకాడమీ నిర్వాహకులు

సంకేత్‌శర్మకు సీవీరామన్ పురస్కారం

దుబ్బాక, మార్చి3: ప్రముఖ జ్యోతిష్య వాస్తుపండితుడు, కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకుడు గొల్లపల్లి సంకేత్‌శర్మ పురస్కారం అందుకున్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో సర్ సీవీరామన్ అకాడమీ వారి సేవా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న విశిష్ట వ్యక్తులకు పురస్కారాలు, గండపెండేరాలు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా జ్యోతిష్య, వాస్తు విభాగంలో సంకేత్ శర్మకు పురస్కారం దక్కింది.

గంజాయి సేవించి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

- సిద్దిపేట సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, మార్చి 3: గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు సేవించి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో దూసుకుపోతున్న సమాజంలో గంజాయి సరఫరా, విక్రయాలు చేసే నేరస్తులు కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారన్నారు. యువత బలహీనతను కొంతమంది ఆసరాగా చేసుకొని గంజాయి మాఫియా రెచ్చిపోతుందన్నారు. పిల్లలు, విద్యార్థుల అమాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకొని పాఠశాల దగ్గర ఉండే పాన్ షాపుల్లో యథేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారని.. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే యువత గంజాయి, మత్తు పదార్థాల బారినపడకుండా వాటిని సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపేలా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం కల్పించడం కోసం పోలీస్ కళాబృందం పనిచేస్తుందన్నారు. మత్తు పదార్థాలు లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారుల సెల్: 8712667446, 8712667447 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

జేసీబీతో నీటిని తోడుతున్న కార్మికుడు

చేర్యాల, మార్చి 3: జనగామ–దుద్దెడ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేర్యాల పట్టణంలో చేపట్టిన జాతీయ రోడ్డు నిర్మాణంతో నిత్యం మిషన్ భగీరథ పైపులు పగిలిపోతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిద్దిపేట మార్గంలోని ఐవోసీ పెట్రోల్ పంపు సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు వద్ద పనులు కొనసాగిస్తున్న క్రమంలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలింది. తాగునీరు వృథాగా పోతుండడంతో కాంట్రాక్టరు దానిని సరిచేసేందుకు జేసీబీ సహాయంతో నీటిని తొలిగించారు. ఏదిఏమైనప్పటికీ రోడ్డు నిర్మాణ పనుల వల్ల ప్రజలు తాగునీటి కోసం ఇక్కట్లు తప్పడం లేదు.

పురుషుల పొదుపు సంఘం డైరెక్టర్ల ఎన్నిక

నూతనంగా ఎన్నికైన పురుషుల పొదుపు సంఘం కమిటీ సభ్యులు

అక్కన్నపేట, మార్చి 3: అక్కన్నపేటలో పురుషుల పొదుపు సంఘం నూతన డైరెక్టర్ల ఎన్నికలు ఆదివారం స్థానిక రేణుకాఎల్లమ్మ దేవాలయం ఆవరణలో జరిగాయి. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఓటింగ్ ద్వారా డైరెక్టర్లుగా మెడబోయిన రవీందర్, గంగారపు అశోక్‌కుమార్, నకిర్తి మునిరాజ్, జీల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అనంతరం పాత, కొత్తగా ఎన్నికైన డైరెక్టర్లు కలిసి సంఘం అధ్యక్షుడిగా జాగిరి నరేందర్, ఉపాధ్యక్షుడిగా మిట్టపల్లి రమేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కందుకూరి అరుణాచారి, కాశబోయిన యాదగిరి, లింగాల శ్రీనివాస్, మెడబోయిన సాంబరాజు, జాగిరి చంద్రశేఖర్, బత్తిని రాజు, గణకుడు మందరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సంఘానికి సంబంధించి పలు తీర్మానాలు చేశారు.

నేడు వీరభద్రస్వామి కల్యాణం

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 3: మద్దూరు మండలంలోని లద్నూర్ వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం వీరభద్ర స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రతికంఠం రామమూర్తి, అర్చకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:30 గంటలకు అర్చకులు స్వామివారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సలేంద్రి యాదగిరి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేస్తారన్నారు. కల్యాణోత్సవానికి భక్తులు హాజరు కావాలని వారు కోరారు.